తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## నీళ్లట్యాంకు బోల్తాపడి వ్యక్తి మృతి



కుప్పం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ డోలగుట్ట వద్ద నీళ్లట్యాంకు బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. కనమపచా ర్లపల్లి గ్రామానికి చెందిన కుట్టెప్ప (47) పంచాయతీ తరపున గ్రామంలో నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకరుతో వస్తుండగా గ్రామసమీపంలో ట్యాంకరు బోల్తాపడింది. దీంతో కుట్టెప్ప అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విబిజిరామ్ జి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



పుల్లంపేట, జులై 23 ప్రభాతవార్త :

పుల్లంపేట మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను కేంద్ర నోడల్ అధికారి అరు ణ్ కుమార్, డ్వామా ఈసి సక్కుదేవి, గురువారం పరిశీలించారు దలవాయిపల్లి, అనంతయ్యగారి పల్లి, అప్పయ్యరాజుపేట, గ్రామాల్లో చేపట్టిన నీటి సంరక్షణ పనులను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి సంరక్షణ మానవ జీవనానికి అత్యంత కీలకమని, వి బి జి రాంజీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే శాశ్విత ఆస్తులు నిర్మాణం, భూగర్భ జలాల పెంపు, సమర్థవంతంగా పనులు నిర్వహించిన అధికారులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసులు, ఈసీ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, శోభ, తదితరులు పాల్గొన్నారు

# బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డుల్లో పారదర్శకత

## కలెక్టర్లతో సిఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జులై 23 ప్రభాతవార్త:

భూ రికార్డుల్లో పారదర్శకత, భద్రత కోసం బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అమలుకు శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అమరావతి నుండి సిఎం చంద్రబాబు గురువారం ఏడు జిల్లాల కలెక్టర్లతో బ్లాక్ చైన్ టెక్నాలజీతో భూ రికార్డుల అంశంపై వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని నాగార్జున వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో సిఎం మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో కంగుంది రెవెన్యూలో 460.19 ఎకరాల అటవీ భూములను 60 ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న 322 మందాఇ రైతులకు జులై 4వ తేదీన అసైన్‌మెంట్ పట్టాలు పంపిణీ చేశామని, గతంలో భూ సమస్యల రికార్డులను పరిశీలిస్తే సమాధానాలు లభ్యం అయ్యేవి కావని, ప్రస్తుతం టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో బ్లాక్ చైన్ టెక్నాలజీ భూసమస్యల పరిష్కారం కోసం సులభం అయ్యిందన్నారు. ఈ కాన్ఫరన్స్ అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ డిజిటల్ రికార్డుల్లో మార్పులు చేయడం, వాటిని రద్దు చేయడం, తిరిగి నమోదు చేయడం వంటి ప్రక్రియల విషయంలో ఇకపై పూర్తి ట్రాన్స్‌యాక్షన్ హిస్టరీ అందుబాటులో వుంటుందన్నారు. ప్రతి ఎల్‌పిఎం దగ్గర ఒక డిజిటల్ కీ వుంటుందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగకరం అన్నారు. రిజిస్ట్రేషన్‌కు ముందు సంబంధిత భూమికి సంబంధించిన 1-బి రికార్డు, ఇసీ, గత లావాదేవీల వివరాలు, యాజమాన్య చరిత్ర వంటి సమాచారంను ముందుగానే పరిశీలించే అవకాశం వుంటుందన్నారు.

ఫలితంగా రిజిస్ట్రేషన్‌కు వచ్చే వ్యక్తి నిజమైన భూ యాజమాని అవునా! కాదా! అనే విషయంను మరింత స్పష్టంగా నిర్ధారించుకోవచ్చునన్నారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా భూ రికార్డుల్లో ఎదైనా మార్పు చేయాలంటే సంబంధిత యాజమానికి ముందుగా సమాచారం అందుతుందన్నారు. దీంతో నకిలీ రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో అనధికారిక మార్పులు, ఇసిలు, వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో అక్రమ మార్పులు వంటి సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చు నన్నారు. పెనుమూరు మండలంలో ఈ వ్యవస్థను పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, రానున్న ఒకటి రెండు నెలల పాటు ఈ వ్యవస్థ పనితీరుపై సమగ్రంగా అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్తూరు జిల్లా రిజిస్ట్రార్ ఎవిఆర్ మూర్తి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు నాయుడు, పలమనేరు ఆర్డీఓ భవానీ, ల్యాండ్ అండ్ సర్వే డిడి జయరాజ్, సంబంధిత తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు

# ఘనంగా నిర్వహించాలి

## స్వర్ణరథం సేవ టిక్కెట్ ధర 5 వేలు నిర్ణయం
## సీఎం, డీసీఎం, ప్రముఖులకు ఆహ్వానం
## కాణిపాకం ఆలయ పాలక మండలి ఏకగ్రీవ తీర్మానం



విలేకరులతో మాట్లాడుతున్న ఛైర్మన్ మణినాయుడు, ఈఓపెంచల కిషోర్

కాణిపాకం, జూలై 13 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో ఈఏడాది సెప్టెంబర్ 14 నుండి జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర వ్వహించాలని దేవస్థాన పాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. పాలకమండలి సమావేశం గురువారం స్థానిక ఈఓ కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి ఛైర్మన్ మణినాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మన్ వి.మణినాయుడు, ఈవో పెంచల కిషోర్‌లు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా వచ్చే సెప్టెంబర్ 14 నుండి అక్టోబర్ 5 వరకు జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఉభయదారులు, ఆలయ సిబ్బంది సహకారంలో ఉత్సవాలను గత ఏడాది కన్నా ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. త్వరలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుకు సంభదించి ఉభయదారుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే దేవస్థానం వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లుపై సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెలా ఆలయంలో సంకటహర చతుర్థి రోజున స్వామివారికి జరిగే స్వర్ణరథోత్సవం ప్రస్థుతం దేవస్థానం వారే నిర్వహిస్తుండగా ఇకపై స్వర్ణ రథోత్సవం నిర్వహించే అవకాశం భక్తులకు కల్పిస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు స్వర్ణ రథోత్సవంకు 5 వే రూపాయలుగా టిక్కెట్ ధరను ప్రతిపాదిస్తూ సమావేశంలో తీర్మానించినట్లు ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు తెలిపారు. ఆహ్వానపత్రాలు ముద్రణ పూర్తయిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు రాష్ట్రంలోని పలువురు ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించాలని పాలకమండలి తీర్మానించనట్లు ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఈఓ విజయ సాగర్‌బాబు, ఇన్‌చార్జి ఈఈ సతీష్, ఏఈఓలు ప్రసాద్, హరి మాధవరెడ్డి, ధనపాల్, ఎస్వీ.కృష్ణారెడ్డి, ధనంజయ, బోర్డు సభ్యులు నాగరాజులు నాయుడు, నరేష్, శివప్రసాద్, కత్తి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సతీష్, చంద్రకళ, వసంతమ్మ, పద్మలత, కృష్ణవేణి, కెఎస్.అనుసూయమ్మ, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నేడు

# మెగా పీటీఎం-4.0

## విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో ముఖాముఖి



తిరుపతి విద్య, జూలై 23 ప్రభాత వార్త

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం-4.0) నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యాస సామర్థ్యాలు, పాఠశాల అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. జిల్లాలోని 2,357 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సుమారు 1,52,674 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొననున్నట్లు వెల్లడించారు. కార్యక్రమ నిర్వహణ కోసం రూ.47.81 లక్షల నిధులు విడుదల కాగా, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఒక్కో పాఠశాలకు రూ.900 నుంచి రూ.9 వేల వరకు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా అధికారిక కార్యక్రమం తిరుపతి అర్బన్‌లోని ఎస్‌పీజేఎన్‌ఎం పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రగతి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ఎఫ్‌ఎల్‌ఎన్ ఫలితాలు, అభ్యాస స్థాయిలపై వివరాలు అందించనున్నారు. లీప్, దీక్ష యాప్‌ల వినియోగం, సేఫ్ టచ్-బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, కెరీర్ గైడెన్స్, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, గ్రంథాలయాలు, ఎస్‌టీఈఎం, ఎటీఎల్ ల్యాబ్‌లు, విద్యా ప్రదర్శనలను తల్లిదండ్రులు సందర్శించేలా ఏర్పాట్లు చేశారు. తల్లిదం డ్రులకోసం ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు కూడా నిర్వహించ నున్నారు. ప్రధాన వేదికపై ప్రధానోపాధ్యాయుల విద్యా నివేదిక, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల టాపర్ల ప్రసంగాలు, లీప్ యాప్ ప్రత్యక్ష ప్రదర్శన, డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం, ఓపెన్ హౌస్ నిర్వహించనున్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద ప్రత్యేక మెనూతో సామూహిక భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డీఈఓ తెలిపారు. పాఠశాల- తల్లిదం డ్రులు- సమాజం మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచడం మెగా పీటీఎం-4.0 ప్రధాన ఉద్దేశమని డీఈఓ కె.వి.ఎన్. కుమార్ పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని విజ్ఞప్తి చే

# జై హనుమాన్...దేవుని లీలే...!

## -అపహరణకు గురైన విగ్రహం పున:ప్రతిష్టాపన





తిరుమల, జులై 23ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ఏడో మైలు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఆంజనేయ స్వామి విగ్రహం తిరిగి గురవారం ఉదయం పున:ప్రతిష్టించారు. ఇదే ప్రాంతంలో ఏళ్లతరబడి పూజలందుకున్న ఆ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తి చోరీ చేసిన ఘటనలో టిటిడి విజిలెన్స్ విభాగం, జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టి, 14 గంటల్లోనే నిందితుడిని గుర్తించి విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఉదయం తిరిగి అదే ప్రాంతంలో ఆలయ ఆగమ సంప్రదాయాల ప్రకారం పుణ్యాహ వచనం, జల సంప్రోక్షణం తదితర శాస్త్రోక్త క్రతువులు నిర్వహించి అదే ప్రదేశంలో విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించారు. పున:ప్రతిష్టాపసన పూజా కార్యక్రమంలో టిటిడి అదనపు ఈఓ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యురాలు పనబాక లక్షి ్మ, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ అర్చకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీని అదనపు ఈఓ చౌదరి అభినందించారు.

# పంటల బీమాతో ప్రతి రైతుకు ప్రయోజనం

## అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త :

ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేసుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ పంటల బీమా నమోదుల పురోగతి, రైతులకు అవగాహన కల్పించే చర్యలు, గ్రామాల వారీగా నమోదుల స్థితి, ఎదురవుతున్న సమస్యలు, నమోదు ప్రక్రియను వేగవంతం చేసే చర్యలపై సమగ్రంగా సమీక్షి ంచి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, వర్షాభావం, తుఫాన్లు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితుల వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున పంటల బీమా వారికి ఆర్థిక భరోసా కల్పించే అత్యంత ముఖ్యమైన రక్షణ కవచమని అన్నారు. అందువల్ల ఒక్క అర్హ రైతు కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రుణాలు పొందిన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా నమోదు చేసుకునేలా మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకు మేనేజర్లు సంయుక్తంగా రైతులతో సమావేశాలు నిర్వహించి పథకం ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి సందేహాలు లేకుండా పూర్తి అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రైతులకు పంటల బీమా ప్రాధాన్యతను వివరించాలని, అర్హత కలిగిన ప్రతి రైతు బీమా పరిధిలోకి వచ్చేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు పథకం వివరాలను పూర్తిస్థాయిలో తెలియజేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ, ఉద్యానవన, సహకార, రెవెన్యూ శాఖల జిల్లా అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత బ్యాంకుల ప్రతినిధులు, సీఎస్‌సీ నిర్వాహకులు, రైతు సేవా కేంద్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు

# సిద్ధమౌతున్న శ్రీకాళహస్తి

## ఆశావహుల్లో చిగురిస్తున్న పదవుల ఆశలు
## ప్రతిపక్షంలో ఉత్కంఠత

శ్రీకాళహస్తి, జూలై 23 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళ హస్తి మున్సిపాలిటికి కూడా ఎన్నికలు జరనున్నాయనే సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. ఈ మున్సిపాలిటికి సంబంధించి విలీనం ప్రక్రియలో లోపాలంటూ 2019లో కొందరుకోర్టుకు వెళ్లారు. దాంతో 2020లో జరిగిన ఎన్నికలు జరగలేదు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఈ మున్సిపాలిటి తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. అప్పటిలో ఈ స్థానం జనరల్‌కు కేటాయించగా అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి చైర్మెన్ సీటుపై బిసిలకు కేటాయించారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. కారణం పరిసరాల్లోని గ్రామాలను విలీనం ప్రక్రియ సక్రకంగా జరగలేదంటూ కోర్టులో పిల్‌వేయటంతో ఎన్నికలు జరగలేదు. దాంతో ఐదేళ్ల పాటు అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ప్రణాళిక నిధులు కొల్పోయారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోర్టుకేసులను ఉపసంహరింప జేయించి, ఎన్నికలకు మార్గం సుగమమైంది.

### రోటేషన్ రిజర్వేషన్లో ఎవరికో ఆవకాశం:

శ్రీకాళహస్తి మున్సిపాలిటి రిజర్వేషన్ల రోటేషన్‌లో ఈసారి ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి. 1987లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఈ సీటును గిరిజనులకు కేటాయించారు. అప్పటిలో తెలుగుదేశం దక్కించుకుంది. 1995లో జరిగిన ఎన్నికల్లో జనరల్ సీటుగా నిర్వహించారు. అప్పటిలో కాంగ్రెస్ పార్టీ గెల్చుకుంది. 2000 మహిళలకు కేటాయించారు. అప్పటిలో కూడా తెలుగుదేశం పార్టీయే దక్కించుకుంది. 2005 లోజరిగిన ఎన్నికల్లో ఈ సీటును మహిళకు కేటాయించగా కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. 2014లో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. 2019 నుంచి ఎన్నికలు జరగలేదు. ప్రస్తుతం జరుగుతాయనే ఆశ ఆశావహుల్లో చోటు చేసుకుంది.

### పెరగనున్న వార్డులు:

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ప్రస్తుతం 35 వార్డులుగా ఉంది. శ్రీకాళహస్తి పట్టణ జనాబా సుమారు 90వేలు కాగా ఓటర్లు 63 580 మంది ఉన్నారు. కొత్తగా ఎన్నికలు జరిగితే వార్డుల సంఖ్య 44కు పెరిగే అవకాశం ఉంది. దాంతో ఆశావహుల్లో ఆశ చిగురించింది. ఇక ప్రతి పక్షంలో ఉ త్కంఠత చోటు చేసుకుంది. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి కాబట్టి బిజెపి, జనసేనలకు సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. తెలుగుదేశం పార్టీలో చైర్మెన్ పగ్గాలు ఎవరికి దక్కుతాయన్న అంశంపై ఉత్కంఠత చోటు చేసుకుంది. అయితే మున్సిపాలిటి రిజర్వేషన్లలో ఏమౌతుందో తెలిస్తే తప్ప పదవికి ఎవరికి దక్కుతుందో తేలదు.

## ఈ ఏడాదైనా బొప్పాయి రైతులకు

# న్యాయం జరిగేనా..?



రైల్వేకోడూరు రూరల్, జులై 23 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు మండలంలో బొప్పాయి సాగు చేస్తున్న రైతులు ఈ ఏడాదైనా అప్పుల నుండి గట్టక్కేనా అన్న అనుమానాలు రైతుల్లో రేకెత్తిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా అత్యంత ఖరీదైన బొప్పాయి మొక్కలను కొని, సాగు చేసి వాటిని ఫలితం వచ్చేంతవరకు కష్టపడి సాగు చేయడంతో ఈ ఏడాదైనా పంట ద్వారా కొంత అప్పుల నుండి ఊపిరి పీల్చుకోగలమా అన్న అనుమానాలను బొప్పాయి రైతుల్లో ఆందోళన కలిగిస్తున్న సందర్భంలో బొప్పాయి వ్యాపారస్తులు 18 నుండి 14కు రేటు పలకడంతో ఒక్కసారిగా బొప్పాయి రైతులు రైల్వే కోడూరు మండలంలో పలుచోట్ల నిరసనలు తెలియజేసిన నేపథ్యంలో సమాచారాన్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి రావడంతో తిరుపతి జాయింట్ కలెక్టర్ రావడం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రైతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎట్టకేలకు బొప్పాయి రైతులకు సరైన ధరలు కేటాయించి వారికి నష్టం వాటిల్లకుండా వారిని లాభాల బాటలోనే పయనించే విధంగా జిల్లా అధికారులు చొరవ తీసుకోవడం రైతుల్లో వక్కింత ఆనందాలు వెల్లువిరుస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ బొప్పాయి రైతుల గతంలో ఎటువంటి పలు రకాల నిరసనలు జరిగిన విషయం విధితమే. ఈ సందర్భంగా కాయకష్టం చేసి బొప్పాయి రైతులు ఎన్నో లక్షలాది రూపాయల ఖర్చు చేసి బొప్పాయి సాగును నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా రైతులు సాగు చేశారు. ఇప్పటికైనా దళారులు బొప్పాయి రైతులను నట్టేట ముంచకుండా సాగు చేసిన కష్టానికి ఫలితం చూడాలని రైల్వే కోడూరు సిపిఐ కి చెందిన రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు జ్యోతి చిన్నయ్య, చిన్న రాజు, చింతలపూడి నాగమ్మ, డి హెచ్ పి ఎస్ ఏరియా కార్యదర్శి కటారి గోపాల్ తదితరులు బొప్పాయి పంటను పరిశీలించారు.

# ఆక్రమిత భూమిలో ప్రహరీ గోడ తొలగింపు

## తిరుచానూరులో ఘటనకు రాజకీయ రంగు.. అనుకూల- వ్యతిరేక ప్రచారాలు



తిరుపతిరూరల్, జూలై 23 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ తిరుచానూరు గ్రామ లెక్కదాఖల సర్వేనెంబర్ 479 ఆక్రమిత భూమిలో ప్రహరీ గోడల తొలగింపు ఘటనకు సంబంధించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ పెద్దఎత్తున చర్చకు దారి తీస్తున్నాయి. భారీ పోలీసు బందోబస్త్ మధ్య జెసిబిలతో గోడలు కూల్చివేసిన దృశ్యాలను కొందరు చిత్రీకరించి సోషల్ మీడియాలో పంచుకోవడంతో ఈ వ్యవహారం మరింత హాట్ టాపిక్‌గా మారింది. ఘటనను రహస్యంగా నిర్వహించినప్పటికీ బయటకు వచ్చిన వీడియోలు ఒక్కసారిగా వైరల్ కావడంతో వివిధ వర్గాల మధ్య వాదోపవాదాలు చెలరేగుతున్నాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీల అనుకూల సోషల్ మీడియా వేదికల్లో విభిన్న కోణాల్లో ప్రచారం సాగుతుంది.

### రాజకీయ కోణంలో ప్రచార యుద్ధం

వైయస్సార్‌సిపి అనుకూల వర్గాలు ఈ చర్యను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నాయి. నదీ పరిరక్షణ పేరుతో ప్రత్యేక వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక కూటమి అనుకూల వర్గాలు మాత్రం ఆక్రమణల తొలగింపు చట్టబద్ధ ప్రక్రియలో భాగమేనని స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాన్ని రక్షించడానికి చర్యలు తీసుకున్నారని సమర్థిస్తున్నాయి. భారీ పోలీసు బందోబస్త్...మీడియాకు అనుమతి నిరాకరణ, వేగంగా ప్రహరీ గోడల కూల్చివేత వంటి అంశాలు ప్రజల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ఘటనపై అసలు వాస్తవాలేమిటన్నది తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది.

# పెనుమూరు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ

**– కలెక్టర్ సుమిత్‌కుమార్**

**చిత్తూరు, జులై 23 ప్రభాతవార్త:**
భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, భద్రతలో అధికారుల జవాబుదారీతనంను పెంపొందించడానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారిత వ్యవస్థను చిత్తూరు జిల్లాలో పెనుమూరు మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ వెల్లడించారు. పెనుమూరు మండల పరిధిలో రీ-సర్వే పూర్తయిన ఏడు గ్రామాలైన సిఎస్ అగ్రహారం, కలికిరి, కొండమాగ్రహారం, మోపిరెడ్డిపల్లి, సాతంబాకం, అమ్మగారిపల్లి, తాటిరెడ్డిపల్లి గ్రామాల్లో ఈ బ్లాక్ చెయిన్ ఆధారిత వ్యవస్థను పైలెట్ ప్రాజెక్టు అమలుకు శ్రీకారం చుట్టామని, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా రెవెన్యూ రికార్డుల్లో జరిగే ప్రతి మార్పు భద్రంగా నమోదు అవుతుందన్నారు. గతంలో కొన్ని సందర్భాల్లో భూ రికార్డుల్లో మార్పులు, మ్యుటేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్లు, భూ యాజమానులకు తెలియకుండా జరిగే లావాదేవిలు వంటి సమస్యలు ఎదురయ్యేవని, ప్రస్తుతం అమలులోకి వస్తున్న బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వ్యవస్థ ద్వారా ఎవరు! ఎప్పుడు! ఏ రికార్డుల్లో మార్పు చేశారనే వివరాలు శాశ్వతంగా రికార్డులో నమోదు అవుతా యన్నారు. తద్వారా అధి కారు ల్లో జవాబుదారీతనం మరింత పెరుగుతుందని, తహసి ల్దారు, సబ్ రిజిస్ట్రార్ స్థాయిలో ఎవరైనా రికార్డుల్లో ఏదైనా మార్పులు చేసినా మార్పుకు సంబంధించిన పూర్తి చరిత్ర వ్యవస్థలో భద్రంగా నమోదవుతుందన్నారు.

## నేడు మెగా పిటిఎం సమావేశాలు నిర్వహించాలి

**– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్**

**కుప్పం, జూలై 23 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల ఆదేశాల మేరకు శుక్రవారం కుప్పం మండలంలోని ప్రతి ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ (పిటిఎం) కార్యక్రమంను నిర్వహించాలని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ కోరారు. శుక్రవారం ఉదయం 10.30గంటలకు ఈ పిటిఎం చేపట్టాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్ప ్రక హాజరు కావాలని కోరారు. ఇచ్చిన మాట మేరకు సిఎం చంద్రబాబునాయుడు వరుసగా రెండో ఏడాది తల్లికివందనం పథకంలో భాగంగా పిల్లలు ఉన్న ప్రతి తల్లి ఖాతాలో నగదు జమ చేశారన్నారు.

## రాష్ట్రస్థాయి పారాక్రీడల్లో జ్యోతికి బంగారుపతకం

**శాంతిపురం, జూలై 23 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి పారా క్రీడాపోటీల్లో శాంతిపురం మండలంకు చెందిన జ్యోతి బంగారుపతకం సాధించినట్లు ఎంఇఒలు సెల్వ పాండియన్, చంద్రమ్మ తెలిపారు. భవితకేంద్రం ఉపాధ్యాయురాలు కలీమాబీ శిక్షణలో జ్యోతి రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీల్లో బంగారు పతకం సాధించిందన్నారు. అలాగే 200, 100 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం సాధించిందన్నారు. ఈసందర్భంగా ఎంఇఒలు జ్యోతిని అభినందించారు. మున్ముందు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు.

## గ్రామస్థాయిలో బిజెపి బలోపేతంకు చర్యలు

**శాంతిపురం, జూలై 23 ప్రభాతవార్త**



గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ తులసినాథ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కాశీనాథ్, మండల అధ్యక్షుడు గజేంద్ర కోరారు. గురువారం శాంతిపురంలో జరిగిన సమావేశంలో స్థానిక ఎన్నికల్లో పోటీపై చర్చించారు. అలాగే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరుగుతున్న అరాచక కార్యకలాపాలను ఖండించారు. దేశవిచ్ఛిన్న శక్తులను ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, మురుగేష్ ఆచారి, శంకరప్ప, మురుగేష్ పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**శాంతిపురం, జూలై 23 ప్రభాతవార్త**

మండలంలోని శివరాంపురం పంచాయతీ అంచినాయనికుప్పం సమీపంలో కర్పూరం తోటలో పేకాట ఆడుతున్న ఆరుమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. డ్రోన్ సాయంతో పేకాట రాయుళ్లను గుర్తించామన్నారు. సంఘటనా స్థలికి చేరుకుని ఆరుమంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి వారినుంచి రూ 15750ల నగదు, పేకముక్కలు, సంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజలు జూదం లాంటి అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఏదేని సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని కోరారు.

## 500 కోట్లతో మదర్ డెయిరీ నిర్మాణపనులకు భూమిపూజ

**శాంతిపురం, జూలై 23 ప్రభాతవార్త**



శాంతిపురం మండలంలో 500కోట్లతో ఏర్పాటుకానున్న మదర్ డెయిరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు ఇటీవల సిఎం చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. గురువారం మదర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తదితరులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రైతులు పండించే పళ్లకు మార్కెటింగ్, గిట్టుబాటు ధరలు లభించేలా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. కుప్పం అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు దూరదృష్టి, అభివృద్ధి సంకల్పంతో కుప్పం ప్రాంతం పారిశ్రామికవాడగా మారుతోందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నేతలు సత్యేంద్రశేఖర్, డాక్టర్ వెంకటేష్, చంద్ర, గిరి, కేదార్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ కరాటే ఛాంపియన్‌కు ఘన సన్మానం

**కుప్పం, జూలై 23 ప్రభాతవార్త**



స్థానిక 19వ వార్డుకు చెందిన చిన్నారి ఉర్విశర్మ తిరుపతిలో జరిగిన ఆరవ ఎపి స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచింది. కర్ణాటకలోని మైసూరు నగరంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో స్థానిక కౌన్సిలర్ జిమ్‌దాము గురువారం చిన్నారి ఉర్విశర్మను అభినందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కడ సభ్యురాలు సుగుణమ్మ, మహిళా నేతలు శారదమ్మ, రాధ, శశి, నవనీత, లోకేష్, మల్లాద్రినాయుడు పాల్గొన్నారు.

## ఎంపీపీని పరామర్శించిన మాజీమంత్రి

**పుల్లంపేట, జులై 23 ప్రభాతవార్త :**



పుల్లంపేట మండల అధ్యక్షుడు ముద్దా బాబుల్ రెడ్డిని, మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెదిరెడ్డి రామచంద్రారెడ్డి, గురువారం అనంత సముద్రంలోని బాబుల్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల ఆయనకు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన స్టంట్ ను వేయడంతో ఆయన ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి రెడ్డి పల్లె చెరువు కట్ట దగ్గర పెద్ద రెడ్డి అనుచరులు ఘన స్వాగతం పలికి పూల బొకేలను అందజేశారు. అనంతరం కాన్వాయ్‌తో అక్కడ నుండి అనంతసముద్రంకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, జడ్పిటిసిలు పాలెంకోట రత్నమ్మ, దార్ల రామనాథం, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మడగలం శ్రీనివాసులు, పుల్లంపేట మాజీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసుల రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ కసిరెడ్డి రంగారెడ్డి, నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పుల్లంపేట మండల పార్టీ కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, అనంతయ్య గారి పల్లి కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రెండో విడత ఐటిఐకి దరఖాస్తులు ఆహ్వానం

**వెదురుకుప్పం, జూలై 23 ప్రభాతవార్త :**

రెండవ విడత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేరడంకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం గురువారం తెలిపారు. వెదురుకుప్పం పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ కోర్సు, డ్రస్‌మేకింగ్, మెకానిక్ డీజల్ ఏడాది కోర్సులు ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రాషియన్ మెకానిక్, ఫిట్టర్ రెండు సంవత్సరాల కోర్సులు ఖాళీలు ఉన్నాయని ఆశక్తిగల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 3 రాత్రి 11.55 గంటల లోపు ఐటిఐ ఆడ్‌మిషన్స్.ఎపి.జివో.ఇన్ వెబ్‌సైటులో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## అంబేద్కర్ గురుకుల సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియేట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**చిత్తూరుహెల్త్, జులై 23 ప్రభాతవార్త:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 2026-27 విద్యాసంవత్సరంకు ఇంటర్మీడియేట్ మొదటి, ద్వితీయ సంవత్సరం ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కో-ఆర్డినేటర్ టి.పద్మజ ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ జిల్లా మేఘాద్రిగడ్డ, గుంటూరు జిల్లా అమరావతి తాడికొండ, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కోటల్లో డాక్టర్ బిఆర్ఎజి కేంద్రాలు వున్నాయని, ఈ కేంద్రాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఇంటర్మీడియేట్ విద్యతో పాటు ప్రముఖ కోచింగ్ సంస్థల ద్వారా ఇంటిగ్రేటెడ్ ఐఐటి-జెఇఇ, ఎన్ఇఇటి కోచింగ్ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందన్నారు. ప్రవేశాల్లో 75 శాతం ఎస్సీలకు 25 శాతం ఎస్టీ, బిసీ, ఓసీలకు రిజర్వేషన్లు వుంటాయని, అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## టీచర్ల సమస్యల పరిష్కారంపై దృష్టి

**– డిఇఒ లక్ష్మీనారాయణను కలిసి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిశేఖర్‌రెడ్డి**



**చిత్తూరుహెల్త్, జులై 23 ప్రభాతవార్త:**
జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణను కలిసి విన్నవించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని డిఇఓ ఛాంబర్‌లో గురువారం రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి, ఇతర వైఎస్ఆర్‌టిఎ నాయకులతో కలిసి డిఇఓ లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డిఇఓతో మాట్లాడుతూ జిల్లాలో మధ్యాహ్న భోజనం బిల్లులు, పాఠశాలల్లో పని చేస్తున్న నైట్ వాచ్‌మెన్లు, ఆయాలకు జీతాలు సత్వరం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్‌టిఎ ప్రధాన కార్యదర్శి ఎస్.జైకాంత్, గౌరవ అధ్యక్షులు ధనంజయరెడ్డ, జ్యోతిప్రసాద్, సత్యసారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల వ్యాప్తిపై సర్వే

**గుడిపాల, జులై 23 ప్రభాతవార్త:**



నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం గుడిపాల మండలం నంహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టి ద్వారా సంక్రమించే నులిపురుగులపై శాంపిల్స్ విజయవంతంగా సేకరించారు. ఈ సందర్భంగా అమరావతి నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ పాఠశాలలో 6, 7 తరగతులు చదువుతున్న విద్యార్థుల నుండి మట్టి ద్వారా సంక్రమించే నులిపురుగుల ప్రాబల్య పునర్ సర్వేలో భాగంగా శాంపిల్ సేకరణ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, పౌషక ఆహార స్థాయిలు, నులిపురుగుల వ్యాప్తిని అంచనా వేయడానికి ఈ సర్వే దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడిసి బృందం నుండి రీసెర్చ్ ఆఫీసర్ రోహిత్, టెక్నికల్ ఆఫీసర్ వెంకటరావు, టెక్నిషియన్ కేశవన్, పాఠశాల హెడ్మాస్టర్ దుర్వాసులు, సిహెచ్‌ఓ బాల సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆరోగ్య పరీక్షలపై రాయితీ

**చిత్తూరుహెల్త్, జులై 23 ప్రభాతవార్త:**




అపోలో నాలెడ్జ్ సిటీలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక రాయితీలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి స్టూడెంట్స్ ఫ్యామిలీ డిస్కౌంట్ వోచర్ పథకంను గురువారం ప్రారంభించారు. అపోలో హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రూ.15 వేలు విలువైన సమగ్ర ఆరోగ్య పరీక్షలు కేవలం రూ.4 వేలకు అందించనున్నారు. ఎఐఎంఎస్ఆర్ బోర్డు రూమ్‌లో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం.నాగర్కర్ స్టూడెంట్స్ ఫ్యామిలీ డిస్కౌంట్ వోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు మొదటి ఓచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.ఆగస్టిన్, రిజిస్ట్రార్ అనిల్‌కుమార్ ఎస్, ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, యూనిట్ హెడ్ ఎస్ బాలరాజ్, అరగొండ అపోలో ఆసుపత్రి హెడ్ మహేంద్రప్రసాద్, చిత్తూరు అపోలో క్లినిక్ హెడ్ చంద్రశేఖర్‌తో పాటు వివిధ కళాశాలల డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడేది కార్యకర్తలు - ప్రయోజనం పొందేది ఎవరు?

**పూతలపట్టు, జూలై 23, ప్రభాతవార్త**

ఏ రాజకీయ పార్టీకి అయినా కార్యకర్తలే వెన్నెముక. ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లేది, పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమించేది కార్యకర్తలే. అయితే, కొన్నిచోట్ల సంవత్సరాల తరబడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత దక్కడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పదేళ్లు, పదిహేనేళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలు, స్థానిక నాయకులతో విభేదాలు వస్తే వారిని ప్రత్యర్థి పార్టీకి చెందిన వారిగా ప్రచారం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు, ప్రత్యర్థి పార్టీల నాయకులతో కొందరు స్థానిక నాయకులు సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి పనులు సజావుగా జరిగేలా చూస్తున్నారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో నిజాయితీగా పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారని, వారి సమస్యలను వినే నాయకత్వం అవసరమని పలువురు కోరుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు, గౌరవం, న్యాయం జరిగితేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. కార్యకర్తల విశ్వాసాన్ని కాపాడుకోవడం, వారి కష్టానికి తగిన విలువ ఇవ్వడం, అపోహలు, వర్గపోరాటాలకు తావు లేకుండా అందరినీ సమానంగా చూడడం ప్రతి రాజకీయ పార్టీ నాయకత్వం బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉంది.

## నారా భువనమ్మ పర్యటన జయప్రదం చేయాలి

**– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**



**కుప్పం, జూలై 23 ప్రభాతవార్త**
సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. గురువారం మండలంలోని వసనాడు గ్రామంలో పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వసనాడు గ్రామంలో నారా భువనమ్మ పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై నేతలతో చర్చించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లపై సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కుప్పం నియోజకవర్గంలో నారా భువనమ్మ నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారని పార్టీ శ్రేణులు ఈ పర్యటన జయప్రదంకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నేతలు సంతోష్, బాబు, సుబ్బు, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## 26న ఆత్మజ్ఞాన సదస్సు

**చిత్తూరురూరల్, జూలై 23 ప్రభాతవార్త:**

చిత్తూరుపట్టణం, సంతపేట ఇందిరానగర్ నందు గల లిటిల్ రోస్ గ్లోబల్ స్కూల్లో ఈనెల 26న ఆత్మజ్ఞాన సదస్సును హైదరాబాదుకు చెందిన సీని యర్‌పిరమిడ్ మాస్టర్ ఆనంద్ ప్రసాద్‌చే నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ పిరమిడ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. బి గోపాల క్రిష్ణమూర్తి తెలిపారు. ఉదయం 10 నుండి 11గంటల వరకు మధ్యాహ్నం 2 నుండి 3గంటల వరకు సామూహిక సంగీత ధ్యానం, గురు చేతనత్వ విజ్ఞానంపై ఆత్మజ్ఞాన బోధన వుంటుందన్నారు. ఈ సదస్సుకు ప్రతి ఒక్కరు పాల్గొని ఆత్మజ్ఞానం పొందాలని సంస్థ కన్వీనర్ రాధిక గోపాలక్రిష్ణ తెలిపారు.7 రోజుల పౌర్ణమి అఖండధ్యానంఈనెల 27నుంచి ఆగస్టు 2వ తేది వరకు కాణిపాకం సమీపంలోని శ్రీ విఘ్నేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రంలో 7 రోజుల పాటు అఖండధ్యానం నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ రాధిక గోపాలక్రిష్ణ తెలిపారు. ఈ అఖండ ధ్యానంలో పాల్గొని అనేక రకాల సమస్యలను పరిష్కరించుకొని ఆనందమయ జీవితానికి నాంది పలకాలనీ కోరారు. అలాగే ధ్యానంలో పాల్గొనే వారందరికీ ఉచి వసతి,భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు రాధిక గోపాలక్రిష్ణమూర్తి తెలిపారు.

## మాదకద్రవ్యాల నివారణపై అవగాహన అవసరం

**వెదురుకుప్పం, జూలై 23 ప్రభాతవార్త :**




మాదకద్రవ్యాల వినియోగం వలన సంభవించే ప్రభావాలపై విద్యార్థి దశలో అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నవీన్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అధ్యక్షతన మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన యువత బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని చెప్పారు. డ్రగ్స్ వాడకం వలన దుర అలవాట్లుకు భానిసై విలువైన జీవితం నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. అలాగే సామాజిక చట్టల పై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

**రామకుప్పం, జూలై 23 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పంద్యాల మడుగు గ్రామ సచివాలయంలో గురువారం రైతులకు కూటమి నేతలు యూరియా పంపిణీ చేశారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించి పంట దిగుబడికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కుప్పం నియోజకవర్గానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ రైతులకు యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కృష్ణా నాయక్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, నేతలు చంద్రారెడ్డి, గజేంద్ర రైతుల పాల్గొన్నారు.

## మిట్టపల్లి చెరువు సుందరీకరణ పనులు పరిశీలించిన నేతలు

**రామకుప్పం, జూలై 23 ప్రభాతవార్త**



మండల శివార్లలోని మిట్టపల్లి చెరువు సుందరీ కరణ పనులను కూటమి నేతలు పరిశీలించారు. గురువారం రామకుప్పం మిట్టపల్లి ప్రధాన రోడ్డు వద్ద చెరువు ఆనుకుని ఉన్న స్థలంలో పిల్లల ఆటస్థలం, జిమ్ పరికరాలు ఏర్పాటుకు అనవుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే పనులు వేగవంతమై త్వరలోనే చెరువు సుంద్రీకరణ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మునస్వామి, మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి ,ఆంజనేయ రెడ్డి, ఎంపీపీ సులోచన గుర్రప్ప, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నర్సింహులు, కడ సభ్యుడు రఘు, మురళి,ఏపీ డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**కాణిపాకం, జూలై 23 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యా న్నదాన పథకానికి ఓ భక్తురాలు గురు వారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన కళ్యాణ్ వాణి అనే భక్తురాలు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,002 రూపాయల ను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ వాసుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అరగిరి హుండీల ద్వారా 10.50 లక్షలు ఆదాయం



**తవణంపల్లె, జూలై 23 ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 10.50 లక్షలు రూపాయలు ఆదాయంగా లభించింది. గురువారం ఆలయ ఛైర్మన్ ఎ.రఘుపతి, ఈఓ ఇ.మునిశేఖర్‌ల ఆధ్వర్యంలో అరగొండ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారిచే హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈసందర్భంగా 98 రోజులకు గాను 10,49,809 రూపాయలు ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అధికారి ఎ.చిరంజీవులు, పాలకమండలి సభ్యులు ఎస్.శ్రీధర్‌నాయుడు, శోభ, కె.భాగ్యలక్ష్మీ, అర్చకులు, సిబ్బందితో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నేడుపల్లెలో మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలి

**తవణంపల్లె, జూలై 23 ప్రభాతవార్త:**



మండలంలోని పొన్నేడుపల్లె గ్రామంలో మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువా రం మాదక ద్రవ్యాలపై అవా హన ర్యా లీ నిర్వహించారు. తవణంపల్లె ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ఈగల్ టీం పోలీసులు మాదక ద్రవాల్య లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా వుం డాలని వారు సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు సంభందించి ఎటువంటి సమాచారం వున్నా 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అలాగే ప్రజలకు డ్రగ్ టెస్ట్ కిట్స్, ఎన్‌టీపీఎస్‌యాక్ట్‌గురించిప్రజలకువివరించారు, ఈకార్యక్రమంలో మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కార చర్యలు

**రామకుప్పం, జూలై 23 ప్రభాతవార్త**



మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ గర్నేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి తెలిపారు. గ్రామంలో బావి బోరులో నీరు నిల్వ తగ్గిపోవడంతో సత్వరమే అదనంగా పైపులను బావి బోరులోకి వదిలి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వేసవి ఎండల తీవ్రతతో త్రాగునీటి సమస్యలను అధిగమించి తాగునీటి సరఫరా చేస్తామన్నారు. ఈ

# అభివృద్ధే నా ప్రధాన అజెండా

### టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు రూరల్, జులై 23 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన అజెండా అని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రైల్వే కోడూరు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో ఏకధాటిగా నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారని ఇదే విధానంలో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతామని ఆయన అన్నారు. పట్టణంలో భూగర్భ డ్రైనేజీ తో పాటు వెంకటగిరి కోడూరు రోడ్డు మరియు ఆర్టీసీ బస్టాండ్ ను ఆధునీకికరణ చేసి రైల్వేకోడూరు ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల తమపై పెట్టుకున్న ఆశలను వోమ్ము చేయకుండా నిరంతరం శ్రమతోనే రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులు కల్పించి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు కంకణం కట్టుకున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రజలు తమ కుటుంబం పై ఎంతో ఆశలు పెట్టుకొని ఎన్నికలలో తాము నిలబెట్టిన అభ్యర్థికి గెలుపు చేపట్టడం ప్రజలకు ఎంత చేసిన తక్కువేనని వారి సేవకే అంకితభావంతో ముక్కా కుటుంబం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి చేయదు, అభివృద్ధి ఎరగదు అన్నా చందంగా వైసీపీ ప్రభుత్వం పని చేసిందని అయితే కూటమి ప్రభుత్వం కు ప్రజలు రాష్ట్రాన్ని పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పెట్టుబడులు దేశమంతా ప్రత్యేకంగా చూస్తున్నారని పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ లు నిరంతరం కంటికి రెప్పలా పరిశ్రమలను రప్పిస్తున్నారని వారు చేస్తున్న ఈ సాహస కార్యక్రమాలకు ప్రజలు నీరాజనాలు కురిపిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు చిన్నారులకు బడికి వెళితే దాదాపు 13 వేల రూపాయలు తల్లుల అకౌంట్లో వేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఎప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులుముఖ్యమంత్రికినిత్యం కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ముక్కా రూపనంద రెడ్డి పేర్కొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం నిరసన



సత్యవేడు, జూలై 23 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా న్యాయవాదులపై పెరుగుతున్న దాడిని దృష్టిలో ఉంచుకుని సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు గురువారం ఆందోళన చేపట్టారు. కోర్టు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణపై దృష్టి ఉంచాలంటూ నినాదాలు చేశారు. సత్యవేడు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో సీనియర్ న్యాయవాదుల పీడీ మధు, డి.వి.వెంకటేశ్వరులు, డి.మునిశేఖర్ తదితరులు పాల్గొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజు రోజుకు న్యాయవాదులకు రక్షణ కరువైందన్నారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ కొరకు పటిష్టమైన ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి.రాజా, వైస్ ప్రెసిడెంట్ గీత, కోశాధికారి కుబేర్స్టన్, పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ పోరాటానికి సీపీఎం మద్దతు




పుత్తూరు రూరల్, జూలై 23 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలో డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ గత మూడు రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నారు. పుత్తూరు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వారి పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్ల ఎన్నో సంవత్సరాల నుంచి జీవన ఉపాధిగా ఉన్న డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి నష్టం కలిగించే జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళారీ వ్యవస్థ నిర్మూలన కోసం సబ్ రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటీకరణ చేయడానికి జీవో.396ను తీసుకురావడం అన్యాయమన్నారు. పోరాటానికి సీపీఎం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకటేష్, విజయ్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఓంశ్రీ దక్షిణ కాళీ వారాహి అమ్మవారి శక్తిపీఠంలో మహాచండీయాగం

పుత్తూరు రూరల్, జూలై 23 ప్రభాతవార్త:



పుత్తూరు, నగరికి సమీపంలో ఉన్న కణం మిట్టలో ఓం శ్రీదక్షిణ కాళీ వారాహి అమ్మవారి శక్తిపీఠంలో వెలసిన ఓం శ్రీ వారాహి సమేతం ఉన్నంద భైరవ ఆలయంలో 24 జూలై 2026 శుక్రవారం ఉదయం 9 గంటలకు కలస ప్రతిష్ట భైరవుని బలిపూజ విశేషంగా నిర్వహి స్తారని, అలాగే శని వారం ఉదయం 9 గంటలకు గోపూజ, బాలా త్రిపుర సుందరి పూజ, కన్యపూజ, వరలక్ష్మి వ్రతం, మహా చండీ యాగం, మధ్యా హ్నం అన్నదానం నిర్వహిస్తారని నిర్వాహకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. సాయంత్రం అన్న మయ్య భక్తి సంగీత కచేరి, 26వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు 108 పాల ముం తలతో అభిషేకం, 12 గంటలకు అన్న దానం, సాయంత్రం అగ్ని ప్రవేశం అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, ఆలయ చైర్మన్ తెలిపారు. ఆలయ సెక్రటరీ శ్రీహరి మాట్లాడుతూ 48వ రోజు మండల పూజ పూర్తి, మహా చండీయాగం, రెండో వారం ఆడి ఉత్సవం ఒకే విధంగా రావడం జరిగిందని, కుంభాభిషక్త్రం జరిగిన తరువాత మండల పూజ వారాహి నవరాత్రులు అన్ని ఒకే విధంగా రావడం భక్తులు అందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షం పొందడం విశేషమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంచనీయ కార్యక్రమాలు జరగకుండా తాగునీటిని క్యూలైన్లు, పుత్తూరు స్కౌట్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విధి నిర్వహణగా ఎం.వి.హరినాయుడు, వైస్ చైర్మన్ పి.కె.హరి, ప్రెసిడెంట్ కె.సి.చిన్నదొరై, జాయింట్ సెక్రటరీ కె.ప్రవీణ్‌నాయుడులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు విస్మరిస్తే కఠిన చర్యలు

### మధ్యాహ్న భోజన పథకం అమలుపై డిఈఓ ఆగ్రహం

చంద్రగిరి, జూలై 23 ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందించడంలో నాణ్యతాప్రమాణాలను విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని డిఈఓ కె.వి.ఎన్.కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆరేపల్లి రంగంపేట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర భంగా ఆయన విద్యార్థులతో కలసి సహ ఫంక్తి భోజనం చేశారు. భోజనం రుచికరంగా లేకపోవడం, తగిన కూరలు అందించకపోవడం, నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా విస్మరించడం, కోడిగ్రుడ్డు అందించకపోవడం వంటి నిర్లక్ష్యపూరిత దోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ పాటించకపోవడం, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించకపోవడంపై ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వంట మనిషి బాధ్యత తీసుకోవాలని హెచ్చరించారు. ఆ మేరకు వివరణ కోరుతూ హెచ్ఎంకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌ను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, రుచి, నాణ్యత, పరిశుభ్రతలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడంలో ప్రమాణాలను పాటించాల్సిందేనని తేల్చిచెప్పారు. నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రేక్షకులను అలరించిన కీచకవధ



రామచంద్రాపురం, జూలై 23 ప్రభాతవార్త:

ఎన్ఆర్ కమ్మపల్లిలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలలో గురువారం కీచకవధ హరికథ ప్రేక్షకులను అలరించింది. పాండవులు అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి విరాట్ రాజు కొలువులో వివిధ వేషాలలో చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే ద్రౌపధి మాత సైరంధ్రి వేషధారణలో విరాట్ రాజు భార్య సుధేష్ణ దేవికి దాసిగా చేరారు. సైరంధ్రి అందాన్ని చూసి సుధేష్ణదేవి తమ్ముడు కీచకుడు మోజుపడటం, విషయాన్ని భర్త భీమసేనుడికి తెలపడం, భీమసేనుడు మారు వేషంలో వంటింట్లోకి వెళ్ళడం, సైరంధ్రి కీచకుడిని వంటింట్లోకి రమ్మనడం, అక్కడ జరిగిన ముష్టియుద్ధంలో భీమసేనుడు కీచకుడిని వధించడం వంటి ఘట్టాలు ప్రేక్షకులకు కళ్ళకు కట్టినట్లు వినిపించారు. ఈ కార్యక్రమంలో అమరావతి, సతీష్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

# శ్రీసిటీ యాజమాన్యం శ్రీసిటీ పోలీస్‌స్టేషన్‌కు గంజా కిట్లు అందజేత



సత్యవేడు, జూలై 23 ప్రభాతవార్త

యువత భవిష్యత్‌నుకాపాడి గంజా రహిత సమాజ నిర్మాణం కొరకు శ్రీసిటీ యాజమాన్యం ముందుకొచ్చి శ్రీసిటీ హైటెక్ పోలీస్‌స్టేషన్‌కు పదివేల గంజా కిట్లను శ్రీసిటీ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్ చేతుల మీదుగా సీఐకి అందజేశారు. శ్రీసిటీ పరిశ్రమల్లో పనిచేస్తున్న యువత బంగారు భవిష్యత్ కోసం ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, యువత గంజా వంటి మాధక ద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు శ్రీసిటీ పోలీసులు బయోటెక్ కిట్ల ద్వారా శాస్త్రీయ పరీక్షలు నిర్వహించనున్నారు.

# మేము కొనుగోలు చేసిన స్థలంకు రాజకీయాల అంటగట్టవద్దు - భాస్కర్ రెడ్డి

తిరుపతి హెల్త్, జూలై 23 ప్రభాతవార్త

తిరుచానూరు సమీపంలోని తనపల్లి నల్లమాని కాల్వ గ్రామ లెక్క దాఖలా 53 సెంట్లు భూమిని నా భార్య బి. రాధిక పేరుపై విజయ్ కుమారి నుండి 2008లో కొనుగోలు చేశామని, అయితే సదరు భూమికి సంబం ధించి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మధు పేర్లను ప్రస్తావిస్తూ రాజకీయాలు అంటగట్టడం సరికా దన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము కొనుగోలు చేసిన స్థలంకు పక్కనే ఉన్న పోరంబోకును సైతం విజయ్ కుమారి గతంలో తమకు విక్రయించారని, సదరు భూమిలో నిర్మాణం చేయడానికి ప్రయత్నిస్తే దానిని అడ్డుకొని మేమేదో కబ్జా చేస్తున్నామని ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.

# వందకోట్ల విలువచేసే భూములు భూమన కబ్జా చేశారు

### - జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణ

తిరుపతి హెల్త్, జూలై 23, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం హయాంలో 2019-24 మధ్య భూమన భూకబ్జాలకు పాల్పడ్డారని జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఆరోపించారు. కిరణ్ రాయల్ మాట్లాడుతూ సుమారు 100కోట్ల విలువచేసే భూములను భూమన కరుణాకర్ రెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. మంగళం, తిరుచానూరులో 16 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించారని, తిరుపతి, పరిసర ప్రాంతాల్లో భూమన బాధితులు చాలా మంది ఉన్నారన్నారు. భూమన బాధితులు ముందుకు వచ్చి వారికి జరిగిన అన్యాయాన్ని నిర్భయంగా చెప్పొచ్చని బాధితులకు సూచించారు. భూకబ్జాకు పాల్పడలేదని భూమన బేడీ ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రమాణం చేయాలన్నారు. తిరుమల నడక మార్గంలో విగ్రహ మాయంపై భూమన అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, నిరాధార ఆరోపణలు మానుకోవాలని అన్నారు. విగ్రహం మాయం చేయడం వెనుక భూమన హస్తం ఉందన్న అనుమానం కలుగుతుందని వాపోయారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలకృష్ణ కోలుకోవాలని ఎమ్మెల్యే కాణిపాకంలో పూజలు

కాణిపాకం, జూలై 23 ప్రభాతవార్త:

సినిమా షూటింగ్‌లో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని కోరుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ గురువారం ప్రత్యేకపూజలు చేశారు. ఈమేరకు ఆయన గురువారం సాయంత్రం కాణిపాకంలో బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద 101 కొబ్బరి కాయలను కొట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ షూటింగ్‌లో గాయపడిన నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం చైర్మన్ వి.మణినాయుడు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు నాయుడు, స్థానంక మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, పూర్ణచంద్రరావు, ఎల్బీనాయుడులతో పాటు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

# వ్యక్తిగత విభేదాలకు విద్యాసంస్థలు వేదికలు కావు: సీఐ

రేణిగుంట, జూలై 23 ప్రభాతవార్త

వ్యక్తిగత విభేదాలకు విద్యాసంస్థలను వేదిక చేసుకొని విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర హెచ్చరించారు. కరకంబాడి తిరుపతి మార్గంలోని ఓ విద్యా సంస్థకు చెందిన విద్యార్థిపై అదే విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు దాడి చేసిన కేసులో ముగ్గురు విద్యార్థులపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ పోలీసులు తెలిపారు. జూలై నెల 21వ తేదీ కళాశాల ముగించుకుని ఆ ప్రాంతంలో ఉన్న జిరాక్స్ షాప్ వద్ద ఆటో కోసం వేచి విద్యార్థిపై ముగ్గురు విద్యార్థులు గొడవపడి ఓ విద్యార్థి చేతిలో ఉన్న కూల్ డ్రింక్ బాటిల్‌తో తల వెనుక భాగంలో కొట్టాడు. తరువాత ముగ్గురు విద్యార్థులు సదరు విద్యార్థిపై చేతులు కాళ్లతో దాడి చేసినట్టు ఫిర్యాదులో దాడికి గురి అయిన విద్యార్థి తెలిపాడు. దాడికి గురి అయిన విద్యార్థి తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొంది బుధవారం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు..

# మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం



రేణిగుంట, జూలై 23 ప్రభాతవార్త

మహిళలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని రేణిగుంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో రవిచంద్ర, అర్బన్ సీఐ జయచంద్ర సంయుక్తంగా తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారక రామానగర్ నందు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గురువారం మహిళలకు భద్రతపై రేణిగుంట అర్బన్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తెచ్చిందన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. మహిళలు స్వీయ రక్షణ అలవర్చుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు 112 నంబరుకు కాల్ చేసి సహాయం పొందవచ్చు అని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర స్పష్టం చేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ ను లిఫ్ట్ చేయవద్దని తెలిపారు. వాట్సాప్ లో వచ్చే బ్లూ లింకులను క్లిక్ చేయడం ప్రమాదం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫోన్లకు వచ్చే ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు ఇతరులకు తెలపకూడదన్నారు. కార్యక్రమంలో కరకంబాడి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, మహిళలు, విద్యార్థినిలు పాల్గొన్నారు...

# కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ కట్టుబడి ఉంది



రేణిగుంట జూలై 23 ప్రభాతవార్త

కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సంక్షేమానికి ఇటు రాష్ట్రస్థాయిలో అటు జాతీయస్థాయిలో భారతీయ మజ్దూర్ సంఘ్ అలుపెరుగని పోరాటం చేస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి వెంకటాద్రి యాదవ్ అన్నారు. బి ఎం ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బి ఎం ఎస్ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ నిరంతరం కార్మిక కర్షక లోకానికి అండదండలుగా ఉందన్నారు. వారికోసం పోరాడి ఎన్నో సంక్షేమాలను దక్కే విధంగా చేసిన ఘనత బిఎంఎస్ కు దక్కుతుందన్నారు. అంగన్వాడి, కార్యకర్తలు వర్కర్ల గ్రాట్యుటీ విడుదల కావడానికి బి ఎం ఎస్ కృషి అందరికీ తెలుసన్నారు.

# పెన్షన్ పునరుద్దరణపై ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షం

### చంద్రబాబు చిత్రపటానికి ఉపాధ్యాయుల పాలాభిషేకం



చంద్రగిరి, జూలై 23 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) స్థానంలో ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) విధానాన్ని పునరుద్ధరించడం పట్ల ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక టవర్ క్లాక్ వద్ద ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దోర్నకంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం డి.జగదీష్ మాట్లాడుతూ సుధీర్ఘ నిరీక్షణ అనంతరం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సుమారు 11 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. 2004 సెప్టెంబర్ 1 నాటికి ముందు ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాలు, విడుదల చేసిన నోటిఫికేషన్లు ద్వారా ఎంపికైన ఉద్యోగులకు సిపిఎస్ అమలులో వుండేదని అన్నారు. 2026 జూలై 13న విడుదల చేసిన జీఓ ద్వారా సిపిఎస్ పరిధిలో వున్న ఉద్యోగులు ఓపిఎస్‌కు మారడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, సహకరించిన ఉప ముఖమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ నాయుడు, రెడ్డి వెంకటరమణ, రామిరెడ్డి, లక్ష్మి, చెంచయ్య, ప్రసన్న, అమర్‌నాథ్, నాదముని, తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లే ఖరుల నూతన కార్యవర్గం ఎన్నిక

కుప్పం, జూలై 23 ప్రభాతవార్త



కుప్పం నియోజకవర్గం దస్తావేజు లేఖరుల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘు స్వామి, ఉపాధ్యక్షుడిగా యశ్వంత్, ప్రధాన కార్యదర్శిగా పార్థసారథి ,సహ కార్యదర్శిగా దయాకర్, కోశాధికారిగా రామ్మూర్తి, ఉప కోశాధికారిగా విజయ్ కుమార్ ,సభ్యులుగా వెంకటాచలం, శ్రీధర్, జయ కుమార్, రఘుపతి, గణేష్, చిరంజీవి లను ఎన్నుకున్నారు

# బంద్‌ని జయప్రదం చేయాలి : సీపీఎం

పుత్తూరు రూరల్, జూలై 23 ప్రభాతవార్త:

శుక్రవారం నీట్ పేపర్ లీకేజీ బాధ్యత వహిస్తూ ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష పార్టీలు సీపీఐ డివిజన్ కార్యదర్శి మహేష్, సీపీఎం డివిజన్ కార్యదర్శి వెంకటేష్‌లు జయప్రదం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుంచి దేశవ్యాప్తంగా 1502 పరీక్ష పేపర్లు లీకేజీ అయ్యాయని నీట్ పేపర్ లీకేజీ కారణంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. నీట్ పేపర్ లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహిస్తూకేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ ప్రభుత్వం జరుగుతున్నాయని, పర్యావరణవేత్త సోమనం చూపుతారని, నేటికి ఆస్పత్రిలో అమరణ దీక్ష కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. నీట్ పరిసర విధానం రద్దు చేసి రాష్ట్రాలు వారిగా మెడికల్ ఎంట్రన్స్ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి దిలీప్‌కుమార్, దినేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank Together we can | చిట్టమూరు శాఖ (13493) ఫోన్: 9440905255

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు తెలియజేయడమేమనగా మీరు మా బ్యాంకు వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి పొందిన ఋణమును తిరిగి చెల్లించలేదు. పలుమార్లు నోటీసులు పంపిననూ బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. **10.08.2026**వ తేది లోపు బకాయిలు,ఇతర ఛార్జీలను చెల్లించి తనఖా వుంచిన సెక్యూరిటీలను తిరిగి పొందగలరు. లేనియెడల బ్యాంకు శాఖ ఆవరణంలో **తేది:11.08.2026 సా.4.00గం॥లకు లేదా బ్యాంకు నిర్ణయించిన ఏదేని తేదీలలో వేలం వేయుటకు** బ్యాంకు వారికి అధికారం కలదు.

| క్ర. నెం. | ఖాతానెం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | బంగారు బరువు (గ్రాములలో) | బకాయి మొత్తం ఛార్జీలతో రూ. |
|---|---|---|---|---|
| 1 | 164108514112 | పఠాన్ షబీరా, చిట్టమూరు మెయిన్ రోడ్డు, చిట్టమూరు, తిరుపతి జిల్లా - 524127 | 12.40 | 99,923.00 |

చిట్టమూరు, తేది: 23.07.2026 సం॥ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంకు

# సూళ్ళూరుపేట డివిజన్

## అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన సేవలు : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, జూలై 23 ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం పట్టణంలోని నంద ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సూళ్లూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేసే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందేలా చూడడం బాధ్యతగా భావించి పనిచేయాలని కోరారు. సూళ్లూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సూళ్లూరుపేట టౌన్, దొరవారి సత్రం, తడ అంగన్వాడి కేంద్రాలకు ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఫేజ్ వన్‌లో కేంద్రాలకు, ఫేజ్2లో 125 అంగన్వాడి కేంద్రాలకు మొత్తం 206 అంగన్వాడీ కేంద్రాలకు ఈ స్టవ్‌లను అందజేశారు. 103 మంది లబ్ధిదారులకు బాలామృతం ప్లస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎస్ఎస్‌సిఎస్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పాకం వెంకట సుబ్బయ్య, సిడిపిఓ జ్యోతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాలలో పి4 పథకం ద్వారా టీవీఎస్ సంస్థ వారు నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్స్‌లో విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత విద్యా వ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. హాస్టల్స్‌లో సన్న బియ్యంతో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భోజనం పథకం కూడా మంచి కూరలు కోడిగుడ్డు ఇస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మిన్నగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అవ్వారి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, మాజీ పోలేరమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మురళి, టిడిపి నాయకులు వెంకటాచలం, గల్లా శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, ఎంఈఓ స్వర్ణలత, ప్రిన్సిపాల్ కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ధర్నా హేయమైన చర్య



వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంటి ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేయడం హేయమైన చర్య అని బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ టిటి మణి తెలిపారు. పట్టణంలోని కాశీపేట కూడలిలో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో చేసిన ధర్నాకు బిజెపి నాయకులు నిరసన తెలిపారు. భారతదేశ చరిత్రలో ఒక ప్రధాని ఇంటి వద్ద నిరసన చేయడం ఇది హేయమైన చర్య దేశ చరిత్రలో ఒక ప్రధాని ఇంటి ముందు ప్రతిపక్ష నాయకులు నిరసన దేశ భద్రతకు విఘాతం ముప్పు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన మండిపడ్డారు. ప్రోటోకాల్‌ను అవహేళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలను బిజెపి తీవ్రంగా ఖండించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగినేని గోపాల్ నాయుడు, కాకర్ల రవి, దశరథ రెడ్డి, సుబ్రహ్మణ్యం, భాస్కర్, శివరాజా, తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల రూపాయల వరకు రుణాలు



బాలాయపల్లి, జూలై 23 ప్రభాత వార్త: బాగా పనిచేస్తున్న పొదుపు గ్రూపులకు 20 లక్షల రూపాయల వరకు రుణాలు ఇస్తారని వెలుగు ఏపీ ఏ కిరణ్ తెలిపారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఈ.సి సభ్యులకు రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం నిర్వహించారు. బిజినెస్ డెవల ప్మెంట్ ప్లాన్ ద్వారా మండలంలో ఉన్న 700 గ్రూపులు అభివృద్ధి చెందాలని ఏపీఎం తెలిపారు. బాగా పనిచేసే మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని కోరారు. సంఘాల లెక్కలు సభ్యుల చేతుల్లోనే ఉండాలని, సంఘాల్లో పారదర్శకత ఉండాలని సూచించారు. మన డబ్బులుమన లెక్కలు మొబైల్ యాప్‌లో సభ్యులే చూసుకునే విధంగా రూపొందించారని తెలిపారు. సిసి మాధవి మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత లపై అవగాహన కల్పించారు. పేదరిక నిర్మూలన లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలకి మెరుగైన అవకాశాలు ఇచ్చారని అన్నారు. సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. గతంలో గ్రూపుకి రూ.10వేలు ఇచ్చేవారని ఇప్పుడు రూ.20 లక్షల వరకు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు సురేఖ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ-2025 అక్రమాలపై విచారణ జరపాలి : ఎంపీ



వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన మెగా డీఎస్సీ- 2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పారదర్శకత లోపాలు, అవకతవకలపై సీబీఐ చేత విచారణ జరపాలని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. లోక్‌సభలో వాయిదా తీర్మానం నోటీసు సమర్పించారు. అయితే నీట్ అక్రమాలపై పార్లమెంటులో విపక్ష సభ్యుల నిరసన నేపథ్యంలో చర్చకు రాలేదని ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయనే ఆరోపణలు నిరుద్యోగ యువతను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని తెలిపారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే సంస్థకు అప్పగించడం వల్ల వ్యవస్థలో ఉన్న భద్రతా ప్రమాణాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. గోప్య పరీక్షా పనులతో సంబంధం ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మొదటి ర్యాంకు సాధించడం, అనంతరం అతడిని మెరిట్ జాబితా నుంచి తొలగించడం, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అనుమతించకపోవడం, అతను న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వంటి పరిణామాలు పరీక్షల విశ్వసనీయతపై అనుమానాలు కలిగించాయని ఈ నోటీసులో ఎంపీ పేర్కొన్నారు. నేపథ్యంలో మెగా డీఎస్సీ-2025 నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, పూర్తి మెరిట్, రోస్టర్ జాబితాలను విడుదల చేయాలని, డిజిటల్ ఆధారాలను భద్రపరచాలని, ప్రశ్నాపత్రాల లీకేజీ, స్పోర్ట్స్ కోటా అక్రమాలు, రిజర్వేషన్ ఉల్లంఘనలు, డబ్బులకు ఉద్యోగాల ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లోకసభలో వాయిదా తీర్మానం ఇచ్చినట్లు తెలిపారు.

## ఐటిఐలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తు

వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: ప్రభుత్వ ఐటిఐలో రెండో విడత ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి. చంగల్ రాయన్ తెలిపారు. 2026-27 సంవత్సరానికి మిగిలిన సీట్లను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, డీజిల్ మెకానిక్, రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషన్ టెక్నీషియన్, టర్నర్ ట్రేడ్‌లో ప్రవేశాలకు 3.8.2026 తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఆగస్టు ఆరో తేదీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని వివరించారు. పూర్తి వివరాలు కోసం 9989520009 సెల్ నెంబర్‌కి సంప్రదించాలని కోరారు.

## రైతులు పంటల బీమా చేసుకోవాలి

వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: రైతులు 2026-27వ సంవత్సరానికి ఖరీఫ్ పంటలకు పీఎం ఎఫ్‌బివై పథకం ద్వారా బీమా చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిని సుజాత తెలిపారు. వేరుశనగ నిమ్మ పంటలను గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటారు అని తెలిపారు. సజ్జ పంటను జిల్లా యూనిట్‌గా తీసుకొని పరిగణిస్తారు అని చెప్పారు.

## ఎల్ నీనో ప్రభావం నుండి ... నిమ్మ తోటలను రక్షించుకోవాలి

**- రాయలసీమ జోన్ ఉప పరిశోధన సంచాలకులు డాక్టర్ బి జి రాజులు**



వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: ఎల్‌నీనో ప్రభావం నుండి నిమ్మ తోటలను రైతులు రక్షించుకోవాలని రాయలసీమ జోన్ ఉప పరిశోధన సంచాలకులు డాక్టర్ బి జి రాజులు తెలిపారు. పెట్లూరు వద్ద ఉన్న నిమ్మ చీని పరిశోధన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావం నిమ్మ తోటల మీద పడుతుందని తెలిపారు. నిమ్మ తోటలో ఎండిపోకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని శాస్త్రవేత్తలకు తెలిపారు. డ్రిప్పు ఇరిగేషన్ ద్వారా నేరుగా నీటిని నిమ్మ చెట్లు వేళ్ళు తగిలేటట్టు అందించాలని సూచించారు. నిమ్మ చెట్టు చుట్టూ ఎండిన గడ్డి, వరిగడ్డి, పెసరపొట్టు వంటి వాడితో కప్పాలని తెలిపారు. చేపట్టాల్సి న చర్యలపై వివరించారు. పరిశోధన కేంద్రంలో జరుగుతున్న పరిశోధనపై శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. పరిశోధన కేంద్రంలో సాగుతున్న పరిశోధనలను నేరుగా పరిశీలించారు. ఈ సమావేశాల్లో పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ ఎం రామయ్య, శాస్త్రవేత్తలు శ్యాంసుందర్ రెడ్డి, రూప్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఇండియా చీఫ్ మేనేజర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థలు బంద్

**- పార్లమెంట్ మార్చ్‌లో విద్యార్థులపై లాఠీ ఛార్జికి నిరసన**

చిత్తూరు, జులై 23 ప్రభాతవార్త: ఎన్ఇఇటి పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించిన పార్లమెంటు మార్చ్‌లో విద్యార్థులు, యువతపై పోలీసులు నిరంకువంగా లాఠీ చార్జీ చేయడాన్ని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్, ఎవిఎస్‌లు పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాల పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా మూత పడనున్నాయి. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియేట్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు శుక్రవారం విద్యార్థులకు పూర్తి స్థాయిలో సెలవులు ప్రకటించాయి. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత 12 సంవత్సరాలుగా నిర్వహించిన 152 పరీక్షలకు సంబంధించిన పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయి. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో దేశ వ్యాప్తంగా మనస్థాపం చెందిన 24 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని దేశ వ్యాప్తంగా గత నెల రోజుల నుండి పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పర్యావరణ వేత్త సోనం వాంగ్‌చుక్ ఆసుపత్రిలో వుంటూనే ఆమరణ దీక్ష కొనసాగించనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో ఈ నెల 20వ తేదీన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా డిమాండ్ చేస్తూ లక్షలాది విద్యార్థులు దేశ రాజధాని న్యూఢిల్లీలో శాంతియుతంగా నిర్వహించిన పార్లమెంటు మార్చ్‌లో విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం కదం తొక్కారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పోలీసులు శాంతియుతంగా నిర్వహిస్తున్న విద్యార్థుల పార్లమెంటు మార్చ్‌లోకి చొరబడి అత్యంత అమనవీయంగా లాఠీచార్జ్ చేయడం, వేలాది విద్యార్థులపై టియర్ గ్యాస్ ఉపయోగించడంతో దేశంలోని విద్యార్థి లోకం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి ఇప్పటికే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్నాడు. ఈ క్రమంలో దేశ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలని, నీట్ పరీక్షా విధానంలో సమూల మార్పులు చేపట్టాలని, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షను రాష్ట్రాల వారీగా నిర్వహించాలని, నీట్ తదితర ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశ్నాపత్రాల లీకేజీపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ మేరకు జిల్లాలో సైతం విద్యార్థి సంఘాలు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్, ఎవిఎస్‌లు విద్యాసంస్థల బంద్‌కు సన్నద్ధం కావడంతో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం విద్యాసంస్థలు మూతపడనున్నాయి.

## సాయి కృష్ణ యాచేంద్రను పరామర్శించిన నేదురుమల్లి



వెంకటగిరి, జూలై 23 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎస్‌విబీసీ చైర్మన్ డా. విబిసాయికృష్ణ యాచేంద్రను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆయన హైదరా బాదులో చెయ్యి ఆపరేషన్ చేసుకున్నారు. పలు రాజకీయ అంశాలను చర్చించారు.

## ఎంఎల్ఏను సత్కరించిన జేఏసి నాయకులు



శ్రీకాళహస్తి రూరల్,జూలై 23 ప్రభాతవార్త: మండలం ఊరందూరు గ్రామంలో గురువారం ఉదయం రాష్ట్రజేఏసి నాయకులు శ్రీకాళహస్తి ఉద్యోగ సంఘాల జేఏసి చైర్మెన్ చల్లా చెంచురత్నం యాదవ్ సారధ్యంలో తిరుపతిజిల్లా జేఏసి నాయకులతోకలసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందించారు. రాష్ట్రజేఏసి పిలుపు మేరకు ఈ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలకు సంబంధించి వివరించిన జేఏసి నాయకులు ప్రజా క్షేత్రంలో సమస్యల పరిష్కారానికి అహోర్నిశలు కృషి చేస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జేఏసి నాయకులు చల్లా చెంచురత్నం యాదవ్, తిరుపతిజిల్లా జేఏసి అధ్యక్షులు సురేష్, కార్యదర్శి వెంకట ముని, శ్రీనివాసులు, బాలు, శ్రీకాళహస్తి జేఏసి నాయకులు వెంకటకృష్ణయ్య, మురళి, దాము, సూర్యప్రకాష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు బూడిదవాకం వెంకయ్య, పయని, దామోదరం, బాషా, ఆర్‌టిసి యూనియన్‌నాయకులు శివకుమార్, సుబ్రమణ్యం, పంచాయతీరాజ్ యూనియన్ నాయకుడు సుధాకర్, ఇంటర్మీడియేట్ బోర్డ్ యూనియన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని మరణంలో వీడని మిస్టరీ

**నెల రోజులు గడుస్తున్నా కొనసాగుతున్న సస్పెన్స్**




పలమనేరు, జూలై 23 ప్రభాతవార్త: పలమనేరు సమీపంలోని గంగవరం మండలం బండమీద జరావారిల్లెలో 9వ తరగతి విద్యార్థిని శిరీష మరణంపై సస్పెన్స్ వీడడంలేదు. శిరీష ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందా లేక ఎవరైనా చంపి వేలాడదీశారా అన్న అనుమానాలు వీడడంలేదు. దీంతో గురువారం సిపిఐ నాయకులు విద్యార్థిని తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిక్కచ్చిగా దర్యాప్తు చేసి వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బండమీద జరావారిపల్లెకు చెందిన యానాది కులానికి చెందిన బాలప్ప, పద్మమ్మ దంపతుల కుమార్తె శిరీష ఇదే గ్రామంలోని ప్రభుత్వ హైస్కూలులో 9వ తరగతి చదువుతోంది. ఈ నేపథ్యంలో జూన్ 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతిచెందినట్లు గుర్తించారు. దీనిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తూ తమ కుమార్తె ఉరి వేసుకొని మృతిచెందే పరిస్థితి లేదని ఎవరో చంపి వేలాడదీశారని ఆరోపిస్తూ జూన్ 29న పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిరీష భౌతిక కాయానికి జూన్ 30 పోస్ట్ మార్టం నిర్వహించారు. ఈ విషయం శిరీష తల్లిదండ్రులు పలమనేరులోని సిపిఐ నాయకులకు తెలియజేశారు. దీంతో జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు చెన్నకేశవులు, మంజునాథబాబు, రామ్మూర్తి, రమేష్, శిరీష తల్లిదండ్రులు బంధువులు యానాది అన్నయ్య, యానాది ధనశేఖర్, యానాది జ్యోతి తదితరులు గంగవరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి వినతిపత్రం అందజేశారు. శిరీష మరణానికి కారణం ఎవరు ఎందువల్ల మృతిచెందింది పోస్ట్‌మార్టం వివరాలు తెలియజేయాలని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలలు మరింత బలోపేతం

**- నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎం-4.0**

**- తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు తప్పక హాజరు**

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**

చిత్తూరు, జులై 23 ప్రభాతార్త: విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యంను మరింత బలోపేతం చేయడం, పాఠశాలల్లో సానుకూల విద్యా వాతావరణంను నెలకొల్పడమే లక్ష్యంగా ప్రభుత్వం శుక్రవారం మెగా పేరెంట్-టీచర్ మీట్(పీటిఎం) కార్యక్రమంను నిర్వహించనుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని 2,076 ప్రభుత్వ పాఠశాలలు, 26 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడానికి పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 1,03,091 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పూర్వం పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు పాల్గొననున్నారన్నారు. ఈ కార్యక్రమంను పక్కాగా విజయవంతం చేయడానికి మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమం పర్యవేక్షణ బాధ్యతలను మండల విద్యాశాఖ అధికారులు చేపట్టనున్నారన్నారు. జిల్లాలో 'తల్లికి వందనం' పథకం కింద 1,98,754 మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా 1,35,452 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో జులై 22వ తేదీ నుండి దశల వారీగా ప్రభుత్వం దశల వారీగా ఆర్థిక సహాయం జమ చేస్తోందన్నారు. మెగా పీటిఎం కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలల అభివృద్ధి, బలోపేతంకు చేపట్టాల్సి న చర్యలపై పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శశికళ అరెస్టు... జయసుధ పరారీ!

రేణిగుంట జూలై 23 ప్రభాతవార్త జగనన్న కాలనీలో ప్లాట్లుకు సంబంధించి ఓ ఉపాధ్యాయురాలికి నకిలీ పట్టాలు ఇచ్చిన కేసులో శశికళ అనే నిందితురాలిని గాజులమండ్యం పోలీసులు గురువారం అరెస్ట్ చేయగా, మరో నిందితురాలు జయసుధ పరారీలో ఉందని పోలీసులు తెలిపారు. పోలీసులు విడుదల చేసిన పత్రికా ప్రకటన మేరకు భారతి అనే ఉపాధ్యాయురాలికి రేణిగుంట మండలం అడుసు పాలెం జగనన్న కాలనీలో ఇంటి స్థలాలకు సంబంధించిన నాలుగు పట్టాలు ఇస్తామని నమ్మబలికి జయసుధ, శశికళలు ఆమె వద్ద 12,05,999 రూపాయలు నగదు తీసుకొని నకిలీ పట్టాలు ఇచ్చినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శశికళను రేణిగుంట రామకృష్ణాపురం సర్కిల్ క్రాస్ వద్ద జ్యోతి నగర్ నందు అరెస్ట్ చేశారు. మరో నిందితురాలు జయసుధ పరారీలో ఉంది. ఆమెను త్వరలో అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## నేటి నుండి గోవిందరాజస్వామి జ్యేష్ఠాభిషేకం



తిరుపతి,జులై 21ప్రభాతవార్త: తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకునేటి నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జ్యేష్ఠాభిషేకం (అభిధేయక అభిషేకం) నిర్వహించనున్నారు. ఈ వార్షిక ఉత్సవంలో స్వామివారి స్వర్ణకవచాలను శాస్త్రోక్తంగా తొలగించి, పవిత్రంగా శుద్ధి చేసి తిరిగి అలంకరిస్తారు. 24 వతేదీ కవచాధివాసం,25న కవచ ప్రతిష్ఠ,చివరగా 26న కవచ సమర్పణ జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం మహాశాంతి హోమం, పుణ్యాహవచనం, ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం,మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడతాయి.

## శాకంబరీ అలంకరణకు కూరగాయలు సిద్ధం



తిరుపతి,జులై 23ప్రభాతవార్త: తిరుపతి కరుమారియమ్మ ఆలయంలో ఆడి నెల శుక్రవారం నేటి ఉదయం 4 గంటలకు అభిషేకం తదుపరి 10 గంటలకు శాకంబరి అలంకారంజరగనుంది. ఈ సందర్భంగా నేటి అలంకారముకు కాయగూరలను భక్తులు సిద్ధం చేస్తున్నారు. అమ్మవారిని ప్రతి ఒక్కరూ దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ అర్చకులు వేలాయుదం, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి కోరారు.

## నేడే మెగా పిటీఎం 4.0

పెళ్లకూరు, జూలై 23 ప్రభాతవార్త: మండలంలోని 61 పాఠశాలలో, సుమారు 2654 విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డివిజన్/ మండల స్థాయి అధికారులు, పాఠశాల అభివృద్ధికి దోహదం చేసే దాతలు, పూర్వ విద్యార్థులు నేడు జరిగే మెగా పిటిఎంలో పాల్గొనలని మండల విద్యాశాఖ అధికారులు పూడి కస్తూరయ్య, మించల శంకరయ్యలు తెలియజేశారు. ఈ సమావేశం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం జరుగుతాయని, ఇందులో విద్యార్థుల ప్రగతిని తెలియజేసే పోలీస్ రికార్డ్స్, జిఎఫ్ఎల్ఎన్ ఫలితాలు, అకడమిక్ పురోగతిపై వివరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ సహకరించాలన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



వాకాడు, జూలై 23 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలోని గురువారం ఎంపీడీవో సాయిప్రసాద్ పాఠశాలను తనిఖీ చేశారు. ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రభుత్వ మధ్యాహ్నం భోజనం పథకమును అందిస్తున్న మెనూను పరిశీలించారు, అదే గ్రామంలో అంగన్వాడి సెంటర్‌ను కూడా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబ్బందులను పాటించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అంగన్వాడిలోనే పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంగన్వాడి వర్కర్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశాలను జారీ చేశారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మనస్తాపానికి గురైన వ్యక్తిని సురక్షితంగా రక్షించిన పోలీసులు



తిరుపతి,జులై 23ప్రభాతవార్త: కుటుంబకలహాల కారణంగా మనస్థాపానికి గురైన వ్యక్తిని తిరుపతి పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీకి చెందిన తాడేల సత్యనారాయణ (39) అక్కడి పీఎంజే జూనియర్స్ సంస్థలో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య బెవర గుణావతి (29). వీరికి యశ్వంత్ , తేజ ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు తేజ వెన్నెముక సంబంధిత ఆరోగ్య సమస్యతో బాధపడుతుండటంతో వైద్యుల సూచన మేరకు గత నెలన్నర కాలంగా తిరుపతిలోని పద్మావతి పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఒకవైపు చిన్నారి ఆరోగ్య పరిస్థితి, మరోవైపు కుటుంబంలో ఏర్పడిన విభేదాలు సత్యనారాయణను తీవ్ర మనోవేదనకు గురి చేశాయి. ఈ పరిస్థితుల్లో తాను ప్రాణాలు తీసుకోవాలని నిర్ణయించుకుని వీడియో సందేశం పంపించి వెళ్లిపోయాడు. సమాచారం అందిన వెంటనే తిరుపతి పడమర పోలీసులు అత్యంత అప్రమత్తంగా స్పందించి, పలు ప్రాంతాల్లో గాలింపు చేపట్టి అతడిని సురక్షితంగా గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం సిఐ పి రామకృష్ణ, ఎస్ఐ హేమాద్రి దంపతులతో ప్రత్యేకంగా మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్యనారాయణను భార్య గుణావతికి కుటుంబ సభ్యుల సమక్షంలో క్షేమంగా అప్పగించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం సిఐని అభినందించారు.


**KUPPAM MUNICIPALITY**

**'e' Procurement Tender Notice**

Roc.No.1924/2025/E1, Dt:23.07.2026

**Tender Notice No: 41/2025-26/AE, Date: 23/07/2026**

**1.No. of Works : 01 No's**

**2.T.S.Amount /E.C.V.Amount : 46.00 Lakhs**

3. Bid Document Downloading Start Date : 24.07.2026 at 11.00 A.M.

4. Bid Document Downloading End Date : 30.07.2026 at 3.00 P.M.

5. Bid Document Submission Closing Date : 30.07.2026 at 3.30 P.M.

6. Price Bid Opening Date : 30.07.2026 at 3.31 P.M.

7.Name &Adress of the Concerned Officer : Commissioner, Kuppam Municipality, Kuppam -517425. Cell : 9849901049. Further details can be seen @ 'e' procurement market place at https://tender.apeprocurement.gov.in from 24.07.2024 at 11.00 A.M.

**Commissioner, Kuppam Municipality**

# తిరుపతి డివిజన్

# రిజిస్ట్రార్‌గా రెండేళ్ల సేవలు పూర్తి..

## భూపతి నాయుడుకు ఉద్యోగుల ఘన సత్కారం



**తిరుపతి విద్య, జూలై 23 ప్రభాత వార్త**

ఎస్వీయూ రిజిస్ట్రార్‌గా రెండేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆచార్య భూపతి నాయుడును ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నాన్‌టీచింగ్ టెక్నికల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయ పరిపాలనలో సమర్థవంతమైన నాయకత్వం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చూపుతున్న చొరవ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని సంఘ నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆచార్య భూపతి నాయుడుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రిజిస్ట్రార్‌గా రెండేళ్ల కాలంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఆయన తీసుకున్న చర్యలు, ఉద్యోగులతో సమన్వయంతో వ్యవహరించిన తీరు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. సత్కారానికి స్పందించిన రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ఉద్యోగుల ఆదరణ, సహకారమే తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ నాయుడు, అనిల్ నాయుడు, సుబ్రహ్మణ్యం, చలపతి, రాజశేఖర్, బి. సోమశేఖర్, పవన్ కుమార్, కుమార్ చౌదరి, లక్ష్మీ ్మనారాయణతో పాటు నాన్‌టీచింగ్ టెక్నికల్ ఉద్యోగుల సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొని రిజిస్ట్రార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి :ఎన్ఎల్ఎస్ఏ

**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**




ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎన్ఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నీట్ పరీక్ష లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎల్ఎస్ఏ జాతీయ అధ్యక్షుడు సుందర రాజు మాట్లాడుతూ, జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశమై నిరసన తెలిపే హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం సరికాదని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలను అణచివేయడం కాకుండా, ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో వారితో చర్చించాలని సూచించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షా వ్యవస్థపై నెలకొన్న అనుమానాలను పారదర్శకంగా విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతియుత నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో విద్యార్థుల రాజ్యాంగ హక్కులను గౌరవించాలని ఎన్ఎల్ఎస్ఏ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎల్ఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ యోగేశ్వర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు డానియల్, నాయకులు సుధీర్, జగదీష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం గళం

### ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంతో చర్చలు..

### సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ



**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**

విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష ్యం వహిస్తే సహించేది లేదని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం స్పష్టం చేసింది. తిరుపతిలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి విభాగం నాయకులు కళాశాల యాజమాన్యంతో సమావేశమయ్యారు. కళాశాలలో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు, ఒత్తిడి లేని విద్యా విధానం ఉండాల్సిన అవసరాన్ని నాయకులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల సమస్యలను తేలిగ్గా తీసుకోకుండా, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ తిరుపతి నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడు తలమంచి స్వరూప్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేదన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునే వాతావరణం కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులపై అనవసర ఒత్తిడి లేకుండా, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని సూచించారు. విద్యార్థుల గొంతుకగా వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కళాశాల యాజమాన్యం హామీ ఇచ్చింది.

## దుర్గసముద్రంలో మహాభారత మహోత్సవాలకు శ్రీకారం

**తిరుపతిరూరల్, జూలై 23 ప్రభాతవార్త:**

తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజు స్వామి ఆలయంలో 44వ వార్షిక మహాభారత ఉత్సవాలు ఈనెల 19వ తేదీ నుంచి ఆగష్టు 3వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మిట్టపల్లి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలో నిర్వహించిన మీడియాతో సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహాభారత ఉత్సవాలు సందర్భంగా ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటలకు ప్రముఖ హరికథ ప్రవీణ, గానకోకిల శ్రీమతి పి.రాణిరెడ్డి భగవతార్ బృందం ఆధ్వర్యంలో మహాభారత హరికథా జ్ఞానయజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 23వ తేది నుంచి ఆగష్టు 2వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 9గంటలకు శ్రీవేంకటేశ్వర నాట్య కళా మండలి మదన్‌మోహన్ బృందం నాటక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. మహాభారత ఉత్సవాలు పురస్కరించుకుని ప్రతిరోజు ఉదయం 8గంటలకు అభిషేకం, అలంకరణ, నివేదన, హారతి నిర్వహించగా సాయంత్రం 7గంటలకు ఊంజల సేవ, భజనలు, నివేదన, హారతి జరుగుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహాభారత ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఇది కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రం కాకుండా సాంప్రదాయం-సంస్కృతి-సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ సమావేశంలో మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, ఒంటేలు చెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పల్లి ఎంపీపీ పాఠశాలలో తల్లికి వందనం సంబరాలు

### పాఠశాలకు ఆర్‌ఓ వాటర్ ప్యూరిఫైయర్ అందజేత




**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**

తిరుపతి ఎంఆర్‌పల్లి ఎంపీపీ పాఠశాలలో తల్లికి వందనం పథకం నిధులు లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో జమ అయిన సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి, తల్లికి వందనం పథకం అమలుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అతిథులు విద్యార్థులతో కలిసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొట్టే హేమంత్ రాయల్ సహకారంతో పాఠశాలకు ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్యూరిఫైయర్‌ను శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ప్రారంభించి పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, తెలుగు యువత నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## విద్యతో పాటు కళలకు ప్రాధాన్యం ఇవ్వాలి: విశ్వనాథ రెడ్డి

### విశ్వం విద్యాసంస్థలో భరతనాట్య మహోత్సవం వైభవం



**తిరుపతి విద్య, జూలై 23 ప్రభాతవార్త**

తిరుపతి జీవకోనలోని విశ్వం హైస్కూల్ ప్రాంగణంలో గురువారం విద్యా నంది నటేశ్వర భరతనాట్య మహోత్సవం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కంచి కామకోటి పీఠం, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భరతనాట్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ నాట్యాచార్యులు ఎం. శ్రీనివాస్ నేతృత్వంలోని నాట్యబృందం ప్రదర్శించిన భరతనాట్య నృత్యరూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శనలు కళాభిమానులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. భరతనాట్యం వంటి శాస్త్రీయ కళారూపాలు మన సంప్రదాయ విలువలను భావితరాలకు అందించే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు, సంస్కృతి, నైతిక విలువలను కూడా పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం భరతనాట్య ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులు, కళాకారులను డా. విశ్వనాథ రెడ్డి అభినందించి, వారి కళా ప్రస్థానం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధ్యాత్మికత, భారతీయ కళా వైభవాన్ని ప్రతిబింబించిన ఈ భరతనాట్య మహోత్సవం అందరి ప్రశంసలు అందుకుంది.

## తిరుపతి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా భీమినేని మునికృష్ణ నాయుడు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త :**

స్థానిక తిరుపతిలోని ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో 2026-27 సంవత్సరానికి సంబంధించి తిరుపతి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని నామినేటెడ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా లయన్ భీమినేని మునికృష్ణ నాయుడు, కార్యదర్శిగా హోటల్స్ అధినేత లయన్ వినోద్ వెంకటాచలం, ట్రెజరర్‌గా లయన్ ఎస్ కె.ముబారక్ భాషా, ఉపాధ్యక్షులుగా సాకం క్రిష్ణమూర్తి, మిట్టా ప్రదీప్‌కుమార్. కె. శివరాం ప్రసాద్, మెంబర్షిప్ కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ కె.రాజేంద్ర ప్రసాద్, ఎల్ సి ఎఫ్ కో ఆర్డినేటర్‌గా గోకుల్ కృష్ణన్, సర్వీస్ చైర్ పర్సన్‌గా మేరీ మగ్దలీనా, మార్కెటింగ్ చైర్ పర్సన్‌గా గోనుగుంట్ల సురేష్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా చిత్రా మోహన్, డైరెక్టర్లుగా మబ్బు సూర్యనారాయణ రెడ్డి, పి.సులోచన, కె ఎస్. నిర్మలా శేఖర్ బాబు లెక్కల నాగరాజ నాయుడు కస్పా పద్మనాభన్ అనంతకుమార్ గౌరీశంకర్‌లు ఎన్నికయ్యారు.

## సంగీత భక్తి ప్రవాహంలో తేలిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాల



**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**

భారతీయ శాస్త్రీయ సంగీతం, భక్తి సాహిత్య వైభవాన్ని విద్యార్థులకు చేరువ చేసే లక్ష ్యంతో కంచి కామకోటి పీఠం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన నంది విద్య నటేశ్వరి కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. మ్యూజిక్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె. రమేష్ మృదంగ వాద్యంతో, కె.వి. కృష్ణ వయోలిన్ సహకారంతో త్యాగయ్య, పురందరదాసు, అన్నమాచార్యుల కీర్తనలను ఆలపించి విద్యార్థులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. సంగీతం ద్వారా భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలను యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విశేష ఆదరణ పొందింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు కిషన్, భీమన్న, ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం, ముస్తాక్ అహ్మద్, శ్రీనాథ్, కిరణ్, విజయశ్రీ, ఉషతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో భారతీయ సంగీత సంప్రదాయ పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎస్పీ డబ్ల్యు డిగ్రీ కళాశాల రెండో సెమిస్టర్ ఫలితాల విడుదల

### 97.4 శాతం ఉత్తీర్ణత నమోదు..

### ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ అభినందనలు




**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తితో నిర్వహించబడుతున్న శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థినుల రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ విడుదల చేశారు. జూన్ 27 నుంచి జూలై 8 వరకు నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచినట్లు ఆమె తెలిపారు. రెండో సెమిస్టర్ పరీక్షల్లో 97.4 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పరీక్షల నియంత్రణాధికారి డా. ఎ. విద్యుల్లత వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో పాటు వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. స్వయం ప్రతిపత్తి విధానంలో నిర్వహించిన పరీక్షలు పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థినులు తమ పరీక్షా ఫలితాలను జియో డిజిక్యాంపస్ యాప్‌లోని స్టూడెంట్ లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని కళాశాల యాజమాన్యం సూచించింది. స్వయం ప్రతిపత్తి పరీక్షల నిర్వహణకు సహకరించిన టీటీడీ కార్యనిర్వహణాధికారి, సంయుక్త కార్యనిర్వహణాధికారి, విద్యాశాఖాధికారి, సంబంధిత విభాగాధిపతులు, అధికారులకు ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. జి. భద్రమణి, డా. సి. దివ్యవాణి, డా. సునీత, డా. సరిత, డా. శిరీష, సూపరింటెండెంట్ శాంతి, నీలదాస్, పరీక్షల విభాగ సభ్యులు జి. సుధాకర్, డా. శైలజ, చంద్రశేఖర్, లక్ష ్మయ్య, వినోద్ (జియో)తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరిక్ష విజ్ఞానానికి విద్యార్థినులను చేరువ



## చేసిన వారోత్సవాలు

**తిరుపతి విద్య, జూలై 23 ప్రభాత వార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల భౌతికశాస్త్ర విభాగం నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ నెల 16 నుంచి 23వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వారోత్సవాల సందర్భంగా భౌతికశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, ట్రెజర్ హంట్, క్విజ్, ఫన్ విత్ ఫిజిక్స్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. నారాయణమ్మ అధ్యక్షత వహించి, విద్యార్థినుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగ ఆచార్య డా. విజయలక్షి ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పేస్ టెక్నాలజీ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అంతరిక్ష పరిశోధనల్లో చోటుచేసుకుంటున్న సాంకేతిక పురోగతి, భారత అంతరిక్ష సంస్థ సాధిస్తున్న విజయాలను వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థినులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థినిని ఆమె అభినం దించారు. ఈ కార్యక్రమానికి భౌతికశాస్త్ర విభాగాధిపతి డా. సి. ఉమాదేవి కన్వీనర్‌గా వ్యవహరించారు. వారోత్సవాల నిర్వహణలో భౌతికశాస్త్ర అధ్యాపకులు డా. వై. జయశ్రీ, డా. డి. ఉమామహేశ్వరి, డా. జి. లక్ష్మీ ్మ సంధ్య, డా. జె. రాధాకృష్ణ, శ్యామలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.




## 25న వ్యాసాశ్రమంకు వెళ్లడానికి అనుమతి

**తిరుపతి హెల్త్, జూలై 23, ప్రభాతవార్త**

ఈ నెల 25న ఏర్పేడులోని వ్యాసాశ్రమంకు వెళ్లడానికి జిల్లా అధికారులు అనుమతి ఇచ్చారని, దీంతో 64వ మలయాళ స్వామి ఆరాధన ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు స్వస్వరూపానంద గిరి తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో వ్యాసాశ్రమం పూర్వ విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. వ్యాసాశ్రమంకు పునర్ వైభవం తీసుకురావడానికి తామంతా కృషి చేస్తున్నామని, కొన్ని లోటుపాట్లు కారణంగా నిరవధిక కార్యక్రమాల కొనసాగింపుకు జరిగిన అంతర్యాన్ని సమావేశాలతో చర్చించుకుని

# కచ్చాపి ఆడిటోరియంలో డా. పి.సి. రాయులు జన్మదిన వేడుకలు





**తిరుపతి విద్య జూలై 23 ప్రభాత వార్త**

ప్రముఖ దాత, సేవాతత్పరుడు డా. పి.సి. రాయులు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న కచ్చాపి ఆడిటోరియంలో ఘన వేడుకలు నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పలువురు వీవీఐపీలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రాయోజక సంస్థల ప్రతినిధులు, ఆహ్వానితులు, శ్రేయోభిలాషులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్, ఆనందం చిత్ర కథానాయిక రేఖా రావు ముఖ్య అతిథులుగా హాజరై జన్మదిన వేడుకలకు మరింత శోభను తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డా. పి.సి. రాయులు సేవలను గుర్తుచేస్తూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖులతో ముఖాముఖి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న డా. పి.సి. రాయులును అభినందించేందుకు వివిధ రంగాల ప్రముఖులు ఒకే వేదికపైకి రానుండటం విశేషంగా నిలవనుంది. వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు హాజరై విస్తృతంగా కవర్ చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి సంబంధించిన సినీ ప్రముఖుల చిత్రాలను కూడా విడుదల చేశారు.

